క్లుప్తంగా

పక్కాగా మధ్యాహ్న భోజన పథకం

విజయనగరం ఫోర్ట్: ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని పక్కాగా నిర్వహించాలని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్ కేసలి అప్పారావు అనానరు. స్థానిక అరకలగెడ్డ వీధి మున్సిపల్ కార్పొరేషన్ ప్రభుత్వ పాఠశాలను ఆయన గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి విద్య, ఆరోగ్యానికి ప్రాధాన్యం ఇస్తున్నారన్నారు. ఉపాధ్యాయులు చిత్తశుద్ధితో బోధన చేపట్టాలని, ఎండీఎం నిర్వాహకులు మెనూ ప్రకారం భోజనం పెట్టాలని సూచించారు. కార్యక్రమంలో బాలల సంక్షేమ సమితి చైర్‌పర్సన్ జి. హిమబిందు, సభ్యులు సుధారాణి, భవానీ, తదితరులు పాల్గొన్నారు.

సభల రద్దు జీఓ మంచిదే

● ఎంపీపీ కల్యాణి



మాట్లాడుతున్న ఎంపీపీ కల్యాణి, తదితరులు

పూసపాటిరేగ: రహదారులపై సభలు రద్దు చేస్తూ వచ్చిన జీఓను స్వాగతిస్తున్నామని ఎంపీపీ మహంతి కల్యాణి , వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పతివాడ అప్పలనాయుడు అన్నారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ, జీఓ 1 అన్ని పార్టీలకూ వర్తిస్తుందన్నారు. ఈ విషయంలో టీడీపీ నాయకులు ఎందుకు ఉలిక్కి పడుతున్నారో అర్థం కావడం లేదన్నారు. లోకేష్, పవన్ కల్యాణ్, చంద్రబాబుతో పాటు అన్ని పార్టీలు కలిసి వచ్చినా, విడివిడిగా వచ్చినా వైఎస్సార్‌సీపీదే విజయమని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ అల్లాడ రమేష్, ప్రజాప్రతినిధులు మహంతి శ్రీనివాసరావు, దేశెట్టి గణేష్, ఎడ్ల రామకృష్ణ, టొంపల సీతారాం, దాడిశెట్టి గోవింద, పి.సత్యం, తదితరులు పాల్గొన్నారు.

డైనింగ్ హాల్ ప్రారంభం



డైనింగ్ హాల్‌ను ప్రారంభిస్తున్న మత్స్యశాఖ డైరెక్టర్ నరసింహులు

భోగాపురం: మండలంలోని ముక్కాం జిల్లా పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో వైఎస్సార్ సీపీ నాయకుడు మైలపల్లి అప్పలకొండ తన తండ్రి నరసింహులు జ్ఞాపకార్థం సుమారు రూ.2 లక్షలతో డైనింగ్ హాల్, ప్రహరీ గేట్ ఏర్పాటు చేశారు. వీటిని మత్స్యశాఖ డైరెక్టర్ మైలపల్లి నరసింహులు గురువారం ప్రారంభించారు. కార్యక్రమంలో హెచ్ఎం దుక్క సన్యాసిరావు, కోట శ్రీనివాసరావు, లక్ష్మీ, రమేష్, మైలపల్లి అనిల్, సిబ్బంది పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో చేరికలు



వైఎస్సార్‌సీపీలోకి చేరిన వారితో ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు

భోగాపురం: మండలంలోని కవులవాడ పంచాయతీ జమ్మయ్యపేటలో నాలుగు కుటుంబాలకు చెందిన టీడీపీ కార్యకర్తలు గురువారం వైఎస్సార్‌సీపీలో చేరారు. వీరికి ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఉప్పాడ సూర్యనారాయణరెడ్డి, సర్పంచ్ కొండపు ఎల్లయ్యమ్మ, కొత్తయ్యరెడ్డి, వైస్ ఎంపీపీ దంతులూరి రావాడబాబు, పడాల శ్రీనివాసరావు, సుందర హరీష్, తదితరులు పాల్గొన్నారు.

11న గొల్ల రామ్మూర్తి విగ్రహావిష్కరణ



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న బహుజన కళామండలి సభ్యులు

విజయనగరం పూల్‌బాగ్: బడుగు, బలహీన వర్గాల చైతన్యం కోసం జీవితాన్నే అంకితం చేసిన బహుజన కళా యోధుడు గొల్ల రామ్మూర్తి విగ్రహాన్ని లక్కవరపుకోట మండలం పోతంపేటలో ఈ నెల 11న ఆవిష్కరించనున్నట్లు బహుజన కవి గంటాన అప్పారావు తెలిపారు. ఈ మేరకు కలెక్టరేట్ వద్ద గురువారం కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అప్పారావు మాట్లాడుతూ, ప్రథమ వర్ధంతి సందర్భంగా విగ్రహావిష్కరణ చేపడుతున్నామని, ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ హాజరుకావాలని కోరారు. కార్యక్రమంలో ఎ. ఉదయ్‌భాస్కర్, దప్పురాజు, పి. సూరిదేముడు, వెంకటరావు, సూరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్ దార్శనికుడు



లబ్ధిదారులకు పింఛన్ పత్రం, నగదు అందజేస్తున్న ఎమ్మెల్యే బడ్డుకొండ, ఎమ్మెల్సీ సురేష్‌బాబు, తదితరులు

● ఎమ్మెల్యే బడ్డుకొండ , ఎమ్మెల్సీ సురేష్‌బాబు

పూసపాటిరేగ:

ప్రతి నెలా ఒకటో తేదీన పింఛన్ అందిస్తున్న ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి దార్శనీకుడని ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు, ఎమ్మెల్సీ పెనుమత్స సురేష్‌బాబు అన్నారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో కొత్తగా మంజూరైన 371 పింఛన్‌దారులకు నగదు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సామాజిక భద్రతలో భాగంగా రూ. 2,750 నుంచి 10 వేల రూపాయల వరకు పెన్షన్లు ఇస్తున్న ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి ఒక్కడేనన్నారు. పింఛన్ పెంపుతో అవ్వాతాతల కళ్లల్లో ఆనందం కనిపిస్తోందన్నారు. రానున్న ఎన్నికల నాటికి పింఛన్ మూడు వేల రూపాయలు అవుతుందని చెప్పారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో పింఛన్ రావాలంటే జన్మభూమి కమిటీల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఉండేదని..నేడు మాత్రం అర్హత ఉంటే చాలు సంక్షేమ పథకాలు ఇళ్ల వద్దే అందుతున్నాయన్నారు. వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, క్యాన్సర్, కిడ్నీ రోగులు, గీత కార్మికులకు పింఛన్‌లు అందించడానికి మూడున్నరేళ్లలో రూ. 62 వేల కోట్లు ఖర్చు చేసిందన్నారు. ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు మాటలు నమ్మి మోసపోవద్దని, చంద్రబాబు రాష్ట్రానికి పట్టిన ఖర్మ అని అన్నారు. టీడీపీ మీటింగ్ జరిగిన కందుకూరులో 8 మంది, గుంటూరులో ముగ్గురుని ప్రచార ఆర్భాటాలతో పొట్టన పెట్టుకున్నాడని మండిపడ్డారు. 2024 ఎన్నికలలో ఓటుతో ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు పతివాడ అప్పలనాయుడు, ఎంపీపీ మహంతి కల్యాణి, జెడ్పీటీసీ సభ్యురాలు మహంతి సీతాలక్ష్మి, వైస్ ఎంపీపీలు అల్లాడ రమేష్, ఎస్. సత్యనారాయణరాజు, రామతీర్థం బోర్డు డైరెక్టర్ దాడిశెట్టి త్రినాథరావు, ఎంపీడీఓ జి.రామారావు, తహసీల్దార్ ఇ.భాస్కరరావు, ప్రజాప్రతినిధులు మహంతి శ్రీనివాసరావు, మహంతి జనార్ధనరావు, పి. లక్ష్మీనారాయణ, దేశెట్టి గణేష్, టి.సీతారాం, డి. గున్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విలువలకు కట్టుబడిన వ్యక్తి సీఎం జగన్

విజయనగరం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి విలువలకు కట్టుబడిన వ్యక్తని నగర డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి కొనియాడారు. నగరంలోని 29వ డివిజన్ పరిధి కృష్ణరాజపురం 35వ సచివాలయంలో నూతన లబ్ధిదారులకు పింఛన్ పత్రాలు, నగదు గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, సామాజిక పింఛన్ 2,750 రూపాయలకు పెంచడంపై లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. గత ప్రభుత్వ హయాంలో పింఛన్ మంజూరు కావాలంటే జన్మభూమి కమిటీ సభ్యులను ఆశ్రయించాల్సి వచ్చేదని.. పైగా ఎవరో ఒక లబ్ధిదారు చనిపోతే ఆ స్థానంలో కొత్తవారికి అవకాశం ఇచ్చేవారన్నారు. కాని వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చాక అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ పింఛన్ అందజేస్తున్నట్లు చెప్పారు. ఎటువంటి అవినీతి, అక్రమాలకు తావు లేకుండా పథకాలను అన్ని వర్గాల ప్రజలకు అందజేస్తున్నామన్నారు. 29వ డివిజన్‌లో రూ.2.50 కోట్లతో డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి సహాయ సహకారాలతో రోడ్లు, కాలువలు, పార్కులు అభివృద్ధి చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో డివిజన్ పార్టీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, యువజన విభాగం అధ్యక్షుడు గుణ, మహిళా విభాగం అధ్యక్షురాలు సుజాత, పైడితల్లి అమ్మవారి దేవస్థానం పాలకమండల సభ్యులు అచ్చిరెడ్డి, సచివాలయ కన్వీనర్లు ఫణి, పప్పు ప్రసాద్, రెడ్డి సతీష్, దమయంతి, సచివాలయ సిబ్బంది, లబ్ధిదారులు పాల్గొన్నారు.



విజయనగరం: లబ్ధిదారులకు పింఛన్ మొత్తాన్ని అందజేస్తున్న డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి

రూ. 142 కోట్లతో అంచనా బడ్జెట్



హాజరైన వివిధ విభాగాల అధికారులు

● మేయర్ విజయలక్ష్మి



సమావేశంలో మాట్లాడుతున్న మేయర్ వెంపడాపు విజయలక్ష్మి

విజయనగరం: మున్సిపల్ కార్పొరేషన్ స్టాండింగ్ కమిటీ 2023–24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రూ. 142 కోట్లతో రూపొందించిన అంచనా బడ్జెట్‌ను ఆమోదించింది. గురువారం స్థానిక కార్పొరేషన్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో స్టాండింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. మేయర్ విజయలక్ష్మి అధ్యక్షతన జరిగిన సమావేశంలో 2023 – 24 వార్షిక బడ్జెట్ ప్రతిపాదనపై సమాలోచనలు చేశారు. అన్ని ఖాతాపద్దుల కింద సాధారణ, మూలధనం రాబడి సుమారు రూ. 107 కోట్లు చూపించగా.. మొత్తం ఖర్చు సుమారు రూ. 142 కోట్లుగా అంచనా వేశారు. ఈ సందర్భంగా మేయర్ విజయలక్ష్మి మాట్లాడుతూ, నగర అభివృద్ధే ధ్యేయంగా వార్షిక బడ్జెట్ అంచనాలు రూపొందించడం జరిగిందన్నారు. ఆదాయ మార్గాలను పెంచుకుని ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు అధికారులు దృష్టి సారించాల సూచించారు. స్టాండింగ్ కమిటీ మెంబర్, కార్పొరేషన్ ఫ్లోర్‌లీడర్ ఎస్‌వీవీ రాజేష్ మాట్లాడుతూ, నగర అభివృద్ధికి అధికారులు రూపొందించిన వార్షిక బడ్జెట్ అభినందనీయమన్నారు. సమావేశంలో ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజావసరాలు మెరుగుపరిచేందుకు, నగరాభివృద్ధికి దోహదపడుతుందన్నారు. నూతన ఆర్థిక సంవత్సరంలో నగరాభివృద్ధికి రూ. 72 కోట్లు కేటాయించినట్లు చెప్పారు. డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి సలహాలు, సూచనలతో పాటు సభ్యులందరి సహకారంతో నగరాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామన్నారు. సమావేశంలో కమిషనర్ ఆర్. శ్రీరాముల నాయుడు, అసిస్టెంట్ కమిషనర్ పీవీడీ ప్రసాదరావు, స్టాండింగ్ కమిటీ సభ్యులు పట్నాన పైడిరాజు, పిన్నింటి కళావతి, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

వాకర్స్ క్లబ్ సేవలు అవసరం

విజయనగరం: సమాజానికి వాకర్స్ క్లబ్ సేవలు ఎంతో అవసరమని క్లబ్ గవర్నర్ కర్రోతు సత్యం అన్నారు. పట్టణంలోని బ్యాంక్ కాలనీ ప్రజా గ్రంథాలయం ఆవరణలో బాలాజీ వాకర్స్ క్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం గురువారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా గవర్నర్ సత్యం మాట్లాడుతూ, నడక ప్రాముఖ్యతను సమాజానికి తెలియజేయడంతో పాటు వివిధ సేవా సంక్షేమ కార్యక్రమాల ద్వారా వాకర్స్ క్లబ్బులు సమాజంలో ప్రధాన పాత్ర పోషిస్తున్నాయన్నారు. పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటడం, మినీ వాటర్ ప్లాంట్ల నిర్మాణం, పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పన, తదితర సేవా కార్యక్రమాలను తమ క్లబ్ ద్వారా మరింత విస్తృతం చేస్తామన్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు ఐ. రామరాజు కొత్త కార్యవర్గంచే ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమంలో పూర్వ గవర్నర్ కృష్ణంరాజు, ఎర్రినాయుడు, ఎంవీఎస్ భగవాన్, నాలుగెస్సుల రాజు, శ్రీరామ్మూర్తి, డి. నాగలక్ష్మి, బీకే సింహాచలం, వి. సుబ్బరాజు, కందుల సంతోష్, జాగీరు కన్నంనాయుడు, ఆర్.భీమ్‌సింగ్, తదితరులు పాల్గొన్నారు.



ప్రమాణస్వీకారం చేస్తున్న కార్యవర్గ సభ్యులు

కాలువ నిర్మాణ పనులకు శ్రీకారం

విజయనగరం: కార్పొరేషన్ హోదా దక్కించుకున్న విజయనగరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తమ అభిమతమని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. నగరంలోని 26వ డివిజన్ పరిధిలో గల జొన్నగుడ్డి, ఎలుగుబంటివారి వీధి, కోరాడ వీధి ప్రాంతాలలో రూ. 38.35 లక్షలతో నిర్మించనున్న కాలువలకు డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి గురువారం శంకుస్థాపనలు చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాలకు చేరుకున్న కోలగట్లకు స్థానిక నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం జోనల్ ఇన్‌చార్జ్‌లు గుజ్జల నారాయణరావు, యవర్ణ కుమారస్వామి మాట్లాడుతూ, సమస్యల పరిష్కారానికి కోలగట్ల నిరంతరం కృషి చేస్తున్నారని చెప్పారు. అందులో భాగంగా 26వ డివిజన్‌లో కాలువల నిర్మాణాలకు శంకుస్థాపనలు చేయడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పూసల అప్పారావు, తదితరులతో పాటు కార్పొరేషన్ ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు.



కాలువల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న డిప్యూటీ స్పీకర్ కోలగట్ల, తదితరులు

ఇద్దరి అరెస్ట్

విజయనగరం క్రైమ్: గంజాయి అమ్మకాలు చేస్తున్న ఇద్దరు యువకులను వన్‌టౌన్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ మేరకు వన్‌టౌన్ సీఐ బి.వెంకటరావు గురువారం అందించిన వివరాలిలా ఉన్నాయి. స్థానిక రైల్వేస్టేషన్ సమీపంలో గంజాయి విక్రయిస్తున్న షేక్ గరీబ్ బాషా, వేముల సాయి కృష్ణలను అదుపులోకి తీసుకుని, వారి వద్దనుంచి 400 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. నిందితులను రిమాండ్‌కు తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కొనసాగుతున్న శత చండీయాగం



చీపురుపల్లి: పట్టణంలో ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ నివాసంలో ఈనెల 3వ తేదీన ప్రారంభించిన శత చండీయాగం మూడోరోజు గురువారం కొనసాగింది. హోమ మహోత్సవం లో ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ శ్రీదేవి దంపతులు, వారి కుమారుడు వంశీకృష్ణ, పావని దంపతులు పాల్గొన్నారు. ఉదయం 9 గంటల నుంచి రాత్రి 9 వరకు హోమం నిర్వహించారు. మరో రెండు రోజుల పాటు యాగం కొనసాగనుంది.

జీఓ ఉపసంహరించుకోవాలి



కలెక్టరేట్ ఎదుట నిరసన చేపడుతున్న జైన మహిళలు

● జైనుల నిరసన ర్యాలీ

విజయనగరం: జైనులకు అత్యంత పవిత్ర ప్రార్థనా స్థలమైన సమ్మేద్ షికార్జీని పర్యాటక కేంద్రంగా పరిగణిస్తూ ఝార్ఖండ్ ప్రభుత్వం జారీ చేసిన జీఓను తక్షణమే ఉపసంహరించుకోవాలని నగరంలోని జైనులు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం పట్టణంలో నిరసన ర్యాలీ చేపట్టారు. జాతీయస్థాయిలో జైన్ సంఘ్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఆందోళనలో భాగంగా వందలాది మంది జైనులు విజయనగరంలో భారీ ర్యాలీ చేపట్టి, కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కలెక్టర్ సూర్యకుమారికి అందజేశారు. అనంతరం జైన్‌సంఘ్ ప్రతినిధులు ప్రవీణ్ అంచాలియ, జ్యోతి బచావత్ మాట్లాడుతూ పవిత్రమైన ప్రార్థన స్థలానికి, పర్యాటక కేంద్రానికి ఎంతో వ్యత్యాసం ఉందన్నారు. జైనులు అతి పవిత్రంగా భావించే సమ్మేద్ షికార్జీని పర్యాటక కేంద్రంగా మార్చి తద్వారా ఉత్తమ ప్రార్థనా స్థలం ప్రాముఖ్యత, పవిత్రతను దిగజార్చే చర్య సరికాదన్నారు. తక్షణమే ఈ జీఓను ఉపసంహరించుకోవాలని ఝార్ఖండ్ ప్రభుత్వాన్ని కోరారు. పట్టణంలోని ఎన్‌సీఎస్ థియేటర్ జంక్షన్ వద్ద ప్రారంభమైన జైన్ సంఘ్ ర్యాలీ వెంకటలక్ష్మి జంక్షన్, గూడ్స్‌షెడ్, బాలాజీ టెక్స్‌టైల్ మార్కెట్ కూడలి మీదుగా కలెక్టరేట్ చేరుకుంది.

టీడీపీ నాయకులు చెప్పేవన్నీ అబద్ధాలే...



పింఛన్ నగదు అందిస్తున్న ఎంపీ బెల్లాన, ఎమ్మెల్యే బడ్డుకొండ, ఎమ్మెల్సీ పెనుమత్స

● ఎంపీ బెల్లాన, ఎమ్మెల్యే బడ్డుకొండ, ఎమ్మెల్సీ పెనుమత్స

నెల్లిమర్ల: టీడీపీ నేతలు చెప్పేవన్నీ అబద్ధాలేనని, వారి మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దని ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు, ఎమ్మెల్సీ డాక్టర్ పీవీవీ సూర్యనారాయణరాజు (సురేష్‌బాబు) పిలుపునిచ్చారు. నెల్లిమర్ల నగరపంచాయతీ గాంధీనగర్ కాలనీలో గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కొత్తగా పెన్షన్లు మంజూరైన లబ్ధిదారులకు నగదు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అధికార దాహంతోనే టీడీపీ అధినేత చంద్రబాబుతో పాటు ఆ పార్టీ నేతలు మాయమాటలతో ప్రజలను నమ్మించడానికి ప్రయత్నిస్తున్నారన్నారు. వారి మాటలు నమ్మి, రాబోయే ఎన్నికల్లో వారికి అధికారం కట్టబెడితే రాష్ట్రం అధోగతి పాలవుతుందన్నారు. ప్రజా సంకల్పయాత్రలో ఇచ్చిన హామీ మేరకు జగన్ మోహన్ రెడ్డి ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని, తాజాగా పెన్షన్ కూడా 2750 రూపాయలు చేశారన్నారు. 2014 ఎన్నికలకు ముందు టీడీపీ అధికారంలోకి వస్తే డ్వాక్రా మహిళల రుణాలను మాఫీ చేస్తామని నమ్మించి చంద్రబాబు ఆ తర్వాత మొండి చేయి చూపించారన్నారు. 2019లో అధికారంలోకి వచ్చిన జగన్ మోహన్‌రెడ్డి డ్వాక్రా రుణాలను పూర్తి స్థాయిలో మాఫీ చేస్తున్నారని, ఈనెల 29న ఆసరా పథకం ద్వారా మరో విడత రుణమాఫీ మొత్తాలను మహిళల ఖాతాల్లో జమచేస్తారని తెలిపారు.

అర్హులందరికీ సబ్సిడీ గ్యాస్ కనెక్షన్లు

అర్హులందరికీ సబ్సిడీపై ప్రధాన మంత్రి ఉజ్వల గ్యాస్ కనెక్షన్లు మంజూరు చేస్తున్నామని ఎంపీ బెల్లాన, ఎమ్మెల్యే బడ్డుకొండ, ఎమ్మెల్సీ పెనుమత్స చెప్పారు. పట్టణానికి మంజూరైన 1850 ఇండేన్ సబ్సిడీ గ్యాస్ కనెక్షన్లను లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో నగర పంచాయతీ వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు చిక్కాల సాంబశివరావు, కమిషనర్ పి.బాలాజీప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో చైర్‌పర్సన్ బంగారు సరోజిని, వైస్‌చైర్మన్లు సముద్రపు రామారావు, కారుకొండ వెంకట కృష్ణారావు, వివిధ కార్పొరేషన్ల డైరెక్టర్లు జానా ప్రసాద్, నౌపడ శ్రీనివాసరావు, మద్దిల వాసు, మెప్మా సీఎంఎం దన్నాన గోవిందరావు పాల్గొన్నారు.

పారదర్శక పాలనే ధ్యేయం

● డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి



లబ్ధిదారులతో మాట్లాడుతున్న డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి

విజయనగరం టౌన్: అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలను పారదర్శకంగా అందించడమే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం పనిచేస్తోందని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. నగరంలోని 12వ డివిజన్ గౌడవీధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పాలనపై ఆరా తీశారు. సంక్షేమ పథకాలు ఎలా అందుతున్నాయని ప్రశ్నించగా.. అందరూ సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం మేయర్ వెంపడాపు విజయలక్ష్మి మాట్లాడుతూ, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలను అందించడమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. అదే పరిస్థితుల్లో అందుతున్న పథకాలు ఏ మేరకు లబ్ధిదారులకు ఆనందాన్నిస్తున్నాయో తెలుసుకునేందుకు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించడం మంచి పరిణామమన్నారు. స్థానిక కార్పొరేటర్ రేగాన రూపాదేవి మాట్లాడుతూ, తమ డివిజన్‌లో అనేక ప్రాంతాలను అభివృద్ధి చేసిన ఘనత డిప్యూటీ స్పీకర్ కోలగట్లదేనని తెలిపారు. కార్యక్రమంలో సహాయ కమిషనర్ ప్రసాదరావు, ఫ్లోర్ లీడర్ ఎస్‌వీవీ రాజేష్, పార్లమెంటరీ పార్టీ ప్రధాన కార్యదర్శి ముద్దాడ మధు, వైఎస్సార్‌సీపీ నాయకులు పద్మావతి, భానుమూర్తి, గోపి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు కోట్లాది రూపాయల లబ్ధి

● ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు



సంక్షేమ పథకాలపై అవగాహన కల్పిస్తూ బుక్‌లెట్ అందజేస్తున్న ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు

భోగాపురం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రజలందరికీ వివిధ సంక్షేమ పథకాల ద్వారా కోట్లాది రూపాయల లబ్ధి చేకూర్చారని ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. మండలంలోని కవులవాడ పంచాయతీ జమ్మయ్యపేటలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఉప్పాడ సూర్యనారాయణ రెడ్డి, సర్పంచ్ కొండపు ఎల్లయ్యమ్మ నేతృత్వంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, తదితరులు ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల వల్ల ఒక్కో కుటుంబానికి కలిగిన లబ్ధిని వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మూడున్నరేళ్లలో వైఎస్సార్ పెన్షన్ కానుక, వైఎస్సార్ ఆసరా, జగనన్న అమ్మఒడి, జగనన్న విద్యా దీవెన, వైఎస్సార్ భరోసా, చేదోడు, వసతిదీవెన, ఫీజు రీయింబర్స్‌మెంట్, సున్నావడ్డీ రుణాలు, రైతుభరోసా పథకాలు, ఆరోగ్యశ్రీ సేవలు, పేదలందరికీ ఇళ్లు, జలయజ్ఞం, మన బడి నాడు – నేడు, వైఎస్సార్ కంటివెలుగు, వైఎస్సార్ బీమా, సంపూర్ణ పోషణ, చేయూత వంటి పథకాలు అమలు చేసినట్లు చెప్పారు. గతంలో టీడీపీ నాయకులు ఇచ్చిన ఏ హామీని పూర్తిస్థాయిలో అమలు చేయలేకపోయారని ఆరోపించారు. ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి మాత్రం ఇచ్చిన మాటకోసం ఎంతటి కష్టాన్నైనా భరించి పథకాలు అమలు చేస్తున్నారని కొనియాడారు. కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో కూడా పథకాలు అమలు చేసిన ఘనత జగనన్నకే దక్కుతుందని చెప్పారు. అనంతరం గ్రామంలో రూ.6.50 లక్షలతో నిర్మించిన అంగన్‌వాడీ భవనాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ దంతులూరి రావాడబాబు, మత్స్యశాఖ డైరెక్టర్ మైలపల్లి నరసింహులు, సచివాలయ కన్వీనర్లు పడాల శ్రీనివాసరావు, సుందర హరీష్, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు బైరెడ్డి ప్రభాకరరెడ్డి, కొండపు కొత్తయ్యరెడ్డి, దాట్ల శ్రీనివాసరాజు, అప్పన్న, తహసీల్దార్ కోరాడ శ్రీనివాసరావు, ఎంపీడీఓ దాసరి బంగారయ్య, వివిధ శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.